తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య పత్రిక

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

మే-2021 ₹20/-


# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం

**పోటీ ఫలితాలు**

- ✦ తలిశెట్టి రామారావు అవార్డు...
- ✦ శేఖర్ అవార్డు...
- ✦ బాపురమణ అవార్డు...
- ✦ రాగతి పండరి అవార్డు...
- ✦ సినీ కార్మికులు కార్టూన్ పోటీ

అక్షరాల... కాదు...
అంకెలారా
88 కార్టూనిస్టుల
కితకితలతో...




ప్రత్యేక సంచిక

వాడినా వాడని నవ్వులు... హాస్యానందం లో లాస్ట్ ఇయర్ లాపులు

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం
శుభాకాంక్షలు



చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

*The Complete Fun Magazine*

## Hasyanandam

*Publisher& Editor-* Ramu.P

*FullPillar-* Bnim

*Well Wishers:* Tanikella Bharani,
Dr.Sudarsan,
K.V.V.Satyanarayana,
Mallik,
Sanku

*D.T.P* : P. Ramalakshmi, 9440304993

*Perpetuals:* A.Dayakar, Bachi,
Lepakshi, Bannu, Nagraj,
Krishna, Nagisetty, Venkat

**ముఖచిత్రం: పి.ఎస్.బాబు**

| సంవత్సర చందా | 2 సంవత్సరాల చందా |
|---|---|
| రూ.300/- | రూ.500/- |

**జీవిత చందా: రూ.5000/-లు**

Editorial Office:
**HASYANANDAM,**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM.-522 503,**
Mangalagiri Mndl, Amaravathi.
*Ph*: **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**

**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.

### హోయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... సన్నిహితులకు**
**తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవ**
**శుభాకాంక్షలు!**

తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం, మే, 20 సందర్భంగా ఈ సంచిక పూర్తిగా కార్టూన్‌లతో రూపొందించడం జరిగింది. జనవరి,2020 నుండి ఏప్రిల్, 2021 వరకు హాస్యానందంలో ప్రచురించిన కార్టూన్లు(సెలెక్టెడ్) ఈ సంచికలో ప్రచురించడం జరిగింది. తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలను, అలాగే కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు ఈ సంచికలో ప్రచురించాం!


మే, 20న జరిగే తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ సభ, 'కరోనా' కారణంగా వాయిదా వేయడం జరిగింది. సభ ఎప్పుడు నిర్వహించేది వివరాలు పత్రికాముఖంగా తెలియజేస్తాం!
త్వరలో ఈ 'కరోనా' మన దేశంలో నిర్మూలింపబడి...
అందరూ ఆనందంగా...ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ...

Ramu.P

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య పత్రిక

# హాస్యానందం

**మే-2021**
**19వ సంవత్సరం ✦ 203 వ సంచిక**




# తెలుగుకార్టూనిస్టుల దినోత్సవం-2021 సందర్భంగా నిర్వహించిన కార్టూన్ పోటీల్లో గెలుపొందిన విజేతలు

## తలిశెట్టి రామారావు అవార్డు


నాగ్రాజ్



వర్మ


జెన్నా

## శేఖర్ అవార్డు


ప్రభాకర్

## బాపురమణ పురస్కారం


లేపాక్షి

## రాగతిపండరి పురస్కారం


రమాదేవి





## తలిశెట్టి రామారావు అవార్డుపోటీలో విశిష్ట బహుమతి పొందిన కార్టూనిస్టులు


కృష్ణ


రామ్‌శేషు


అర్జున్


వినోద్


వద్దేపల్లి వెంకటేష్


ప్రేమ్


డా॥ పూతేటి


శేఖర్


ప్రసిద్ధ


టి.ఆర్.బాబు


బాచి


గుత్తుల శ్రీనివాసరావు


శ్రీ


రంగాచారి


చక్రవర్తి


అరుణ్


భగవాన్


సీతారామ్


పైడి శ్రీనివాస్


సురేంద్ర

# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ గీతం!

రచన: **కళారత్న శ్రీ బ్నిం**



**సాకీ:**

ఓ తెలుగు కార్టూనిస్టులారా...
కామెడీ కామ్రేడ్‌లార...
మండే ఎండల మే మాసంలో
నేడే మీడే ట్వంటీరా!

**నినాదం:**

**హేపీ తెలుగు కార్టూనిస్టుల డే...**
**లాఫీ మెమరబుల్ మే ట్వంటీ డే!**

**పల్లవి:**

నవ్వేద్దాం...నవ్విద్దాం...
హాస్యానందాలందిద్దాం!
నవ్విస్తూనే నడిపిద్దాం...
నవ్వుల పువ్వులు పండిద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం1:**

కస్సు బుస్సు ఆడేవారిని...
తాడువు నీవని నవ్విద్దాం!
ఓర్వగాలేక కుళ్ళేవాళ్ళని...
ఇంకా నవ్వి ఏడ్పించేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం2:**

తికమక పెట్టే తిక్కలగాళ్ళని...
మకతిక చేసి పకపకమందాం!
కలహములెట్టి మురిసేవాళ్ళని...
కిలకిల నవ్వీ ఏడ్పించేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం3:**

ఓట్లు అమ్మేసి పాట్లను పొందే...
ఏడ్చేవాళ్ళను చూసి నవ్వుదాం!
సీరియల్ చూసి ఏడ్చేవాళ్ళని...
ఫోటోలు తీసి నవ్వించేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

**చరణం4:**

పెళ్ళాంతోనా పరాచకాలని...
చెళ్ళున కార్టూన్లేసేద్దాం!
ఒక వేలు చూపి నవ్వేవాళ్ళని...
గురివింద నీవని గుర్తు చేసేద్దాం!

**॥నవ్వేద్దాం...నవ్విద్దాం... హాస్యానందాలందిద్దాం॥**

### ఈ సంచిలో ఎక్కడెక్కడ ఏమేమున్నాయి...


తలిశెట్టి రామారావు కార్టూన్ పోటీ ఫలితాలు -8
శేఖర్ అవార్డు కార్టూన్ పోటీ ఫలితాలు -10
బాపురమణ కార్టూన్ పోటీ ఫలితాలు -10
రాగతిపండరి పురస్కారం-2021 -10
సినీకార్మికులు కార్టూన్ పోటీ ఫలితాలు -16

ప్రముఖ కార్టూనిస్టు శ్రీ జయదేవ్‌గారి ఫన్ ప్రశ్నలకు డా॥ సుదర్శన్‌గారి పంచ్ సమాధానాలు 26


లాఫ్టర్ ఈజ్ ద బెస్ట్ మెడిసన్ 49


### ఈ సంచికలో నవ్వులు కురిపించిన కార్టూనిస్టులు

| | | | |
|---|---|---|---|
| ✦ జయదేవ్ | ✦ వనజశ్రీ | ✦ రాంమోహన్ | ✦ రావెళ్ళ |
| ✦ మల్లిక్ | ✦ తోపల్లి ఆనంద్ | ✦ ఎన్.పి.ఎస్.రావు | ✦ పద్మ |
| ✦ ఉత్తమ్ | ✦ గుత్తుల శ్రీనివాస్ | ✦ పెండేల | ✦ టి.ఆర్.బాబు |
| ✦ సరసి | ✦ జెన్నా | ✦ కళాధర్ | ✦ వందన శ్రీనివాస్ |
| ✦ సుభాని | ✦ ప్రసిద్ధ | ✦ ఎస్.వి.రమణ | ✦ గిరి |
| ✦ బ్నిం | ✦ హేమంత్ | ✦ సత్య | ✦ గాయత్రి |
| ✦ ఏవీఎమ్ | ✦ ప్రసాద్ కాజ | ✦ రామారావు | ✦ ఎమ్.ఎ.రవూఫ్ |
| ✦ గాంధి | ✦ మోహన్‌కుమార్ | ✦ శ్రీధర | ✦ పులిపాక |
| ✦ గోపాల్‌కృష్ణ | ✦ బీవీఎస్ | ✦ కాశ్యప్ | ✦ నాగేంద్ర |
| ✦ బన్ను | ✦ నూతి | ✦ వర్మ | ✦ అత్తలూరి |
| ✦ చక్రవర్తి | ✦ టి.భాస్కర్ | ✦ శరత్‌బాబు | ✦ జె.ఎస్.వి. |
| ✦ నాగ్రాజ్ | ✦ వడ్డేపల్లి వెంకటేష్ | ✦ దాస్ | ✦ జైదాస్ |
| ✦ నాగిశెట్టి | ✦ దొరశ్రీ | ✦ ప్రేమ్ | ✦ వర్చస్వీ |
| ✦ శేఖర్ | ✦ హరగోపాల్ | ✦ చైతన్య | ✦ శ్రీకర్ |
| ✦ బాచి | ✦ సుజాత | ✦ షేక్ సుభాని | ✦ డా॥ పూతేటి |
| ✦ కృష్ణ | ✦ కందికట్ల | ✦ శేషు | ✦ పైడి శ్రీనివాస్ |
| ✦ రామ్‌శేషు | ✦ భగవాన్ | ✦ పూర్ణ | ✦ సురేంద్ర |
| ✦ శర్మ | ✦ వినోద్ | ✦ అయ్యప్ప | ✦ ఓనావ |
| ✦ లేపాక్షి | ✦ అర్జున్ | ✦ నెమలికొండ | ✦ బాలకృష్ణ |
| ✦ సాయికృష్ణ | ✦ ఎన్.ధీరజ | ✦ రంగాచారి | ✦ ఎమ్.రాము |
| ✦ శ్రీ | ✦ జి.ఎస్.ఆర్. | ✦ రవిశర్మ | ✦ జెవెన్నెమ్ |
| ✦ ప్రభాకర్ | ✦ కన్నారావు | ✦ నాథ్ | ✦ శ్రీధర్ |





**పారేపల్లి సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం**

ప్రతి పేజీ నవ్వుల వానలను కురిపించింది. ప్రస్తుత యాంత్రిక జీవన గమనంలో మానసికంగా ఉత్సాహవంతం కావటానికి ప్రతి ఒక్కరికి ఈ పత్రిక ఒక మెడిసిన్ లాంటిదే అని అనిపించింది. కథలు, కార్టూనులు, హాస్య శీర్షికలు కడుపుబ్బా నవ్వించాయి. బహుమతులు ఇస్తూ కార్టూన్ కళాకారులను ప్రోత్సహిస్తున్న తీరు అద్భుతం. ఇంతటి హాస్య సమాచారాన్ని సేకరించటానికి నిర్వాహకులు చాలా వ్యయప్రయాసలకు లోనవుతారని పత్రికను చూడగానే అనిపించింది. పత్రిక యాజమాన్యానికి ధన్యవాదాలు.

**హిమబిందు పట్నాయక్, విజయనగరం**

ఏప్రిల్ హాస్యానందం సంచిక చాలా బాగుంది. కథలు కార్టూన్లు బావున్నాయి. ముఖ్యంగా ఎల్.బి.శ్రీరామ్‌గారి ప్రశ్నలకి గుండు సుదర్శన్‌గారి సమాధానాలు సూపర్. ఇద్దరు హాస్యప్రియులు ఒక చిన్న పేజీలో తమ సత్తా చాటారనిపించింది.

**మహేష్ గౌడ్, చౌటుప్పల్**

హాస్యానందం ఉగాది సంచిక బాగుంది. ఎల్బీ, సుదర్శన్‌ల-ఫన్ ప్రశ్నలకు పంచ్ సమాధానాలు ఎంతగానో అలరించింది. ఇక సరదాగా సాగిన 'రామానందం' వ్యాసం చాలా బాగుంది. స్వాతి బలరాంగారు మన రాముగారిని అభినందించటం నిజంగా గొప్ప అనుభూతి. ఈ సంచికలో మధ్యపేజీల్లో ప్రచురించిన తోపల్లి ఆనంద్‌గారి కార్టూన్లు బావున్నాయి. మూడు నెలలకు ఒకసారి అనుబంధంగా ఇలా ఇవ్వటం ఒక మంచి ప్రయత్నం. కీపీటప్!

**పి.సూర్యనారాయణ, బెంగళూరు**

హాస్యానందం మా ఇంట్లో ఒక భాగమయి పోయింది. రిలాక్స్ అవ్వడానికి ఒక మంచి నేస్తం మా హాస్యానందం. ఇంకా కొన్ని పేజీలు ఉంటే బాగుంటుందేమో అనిపిస్తుంటుంది... మధ్య పేజీలో ఫుల్‌అవుట్ పుస్తకం తీసేస్తే మరీ చిక్కిపోయిన ఫీలింగ్. కనీసం ఈ అనుబంధం ఇచ్చినప్పుడయినా కొన్ని పేజీలు పెంచరూ...ప్లీజ్!

**'ప్రభంజనం', కాకినాడ**

మనం నవ్వే నవ్వు...హ...హ...హ (HA...HA...HA). H అంటే హాస్యం... A అంటే ఆనందం. HA...HA...HA... అంటే హాస్యానందం...హాస్యానందం...హాస్యానందం అని నవ్వుతాం! కాబట్టి మన నవ్వులే హాస్యానందం. హాస్యానందంలో ఉన్నది మన నవ్వులే!

## మరో కార్టూన్ పోటీ

కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా **హాస్యానందం** సౌజన్యంతో ఒక కార్టూన్ పోటీని ప్రకటించారు. కార్టూనిస్టులందరూ పాల్గొని ఈ పోటీని విజయవంతం చేయాలని హాస్యానందం కోరుకుంటోంది.

అంశం: **మనిషికి ఆకలి లేకపోతే...**

| | |
|---|---|
| మొదటి బహుమతి: | **రూ.1500/-లు** |
| రెండవ బహుమతి: | **రూ.1000/-లు** |
| మూడవ బహుమతి: | **రూ.700/-లు** |
| ప్రత్యేక బహుమతులు(10): | **రూ.300/-లు** చొప్పున |

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరు తేదీ- జులై,1, 2021.**

**కార్టూన్లు** ఈ మెయిల్‌కి పంపండి-
**hasyanandampoteelu@gmail.com**

## శ్రీ అన్నెపు సన్యాసిరావు స్మారక కార్టూన్ పోటీలు

## ఇంకో కార్టూన్ పోటీ



**హాస్యానందం** సౌజన్యంతో **శ్రీ ఎ. జయకుమార్‌గారు** తమ తండ్రిగారి పేరిట ఈ కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నారు. కార్టూనిస్టులందరూ పాల్గొని ఈ పోటీని విజయవంతం చేయాల్సిందిగా మనవి

| | |
|---|---|
| మొదటి బహుమతి: | **రూ.1000/-లు** |
| రెండవ బహుమతి: | **రూ.800/-లు** |
| ప్రత్యేక బహుమతులు (10): | **రూ.300/-లు** చొప్పున |

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరు తేదీ- జూన్,20-2021.**

**కార్టూన్లు** ఈ మెయిల్‌కి పంపండి-
**hasyanandampoteelu@gmail.com**







## ముళ్లపూడి సింగిల్‌పేజీ హాస్యకథల పోటీ

హాస్యానందం సౌజన్యంతో ప్రఖ్యాత రచయిత ముళ్లపూడి వెంకటరమణగారి పుట్టినరోజు జూన్,28 సందర్భంగా సింగిల్ పేజీ హాస్య కథల పోటీ న్యాయ నిర్ణేతగా- రమణగారి రచనలపై పి.హెచ్.డి చేసిన డా॥ సుశీలమ్మగారు 218 కథలు చదవడానికి అంగీకరించినట్లు పోటీ నిర్వాహకులు శ్రీ ఏ.వి.కృష్ణమూర్తి గారు తెలియజేసారు. ఈ పోటీలో బహుమతులు పొందిన కథలు జూన్ హాస్యానందంలో 'అనుబంధ పుస్తకంగా' అందుకోవచ్చు..




## డా॥ కె.వి.రమణాచారిగారి ఆశీస్సులతో... హాస్యానందం నిర్వహించిన

# కార్టూన్ పోటీ ఫలితాలు

తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా డా॥కె.వి.రమణాచారిగారి ఆశీస్సులతో... హాస్యానందం, బాపురమణ అకాడమీ నిర్వహించిన కార్టూన్‌పోటీల బహుమతుల ఎంపిక ప్రక్రియ– ప్రఖ్యాత రచయిత, నటులు, దర్శకులు శ్రీ తనికెళ్ళభరణిగారు, ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ ఏవీఎమ్‌గారు, కళారత్న శ్రీ బ్నింగారు, బాపురమణ అకాడమీ శ్రీ సుబ్బరాజుగారు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీలను విజయవంతం చేసిన కార్టూనిస్ట్ మిత్రులకు ధన్యవాదాలు. బహుమతులు గెలుచుకున్న కార్టూనిస్ట్ మిత్రులకు అభినందనలు. **–ఎడిటర్**



కరోనా భయం...భయంకరమైన ఎండలూ...! మహా చిరాగ్గా అనిపిస్తున్న సమయంలో...

మల్లెపూల బుట్టతో హాస్యానందం రాముగారు వచ్చారు.


ఆ బుట్టనిండా ఎన్ని పూలో...

ఆ నవ్వుల పువ్వుల్ని మనసుకి హత్తుకుని ఆనందిద్దామనుకుంటే... అబ్బే అలా కాదు... వన్...టూ...త్రీ... మీకు నచ్చినవి ఏరి తీయమన్నారు. మూడేనా అంటే... కాదులెండి... ఇంకో ఇరవై నచ్చినవి తీసుకోండి అన్నారు.

అన్నీ బావున్నాయి... వాటిలోంచి 23 నాకు నచ్చిన కార్టూన్లని ఎంచుకున్నాను...

బాపురమణ అకాడమీ సుబ్బరాజు సాక్షిగా, శబ్దతరంగాల్లో బ్నిం పర్యవేక్షిగా... అంతకు ముందే కొన్ని పువ్వులు ఎంచినందుకు పెద్దలు ఏవీఎమ్ గారికి నమః.

శుభం భూయాత్!













## గమనిక


ప్రతియేడు మే 20న కార్టూనిస్ట్‌లు, కార్టూన్ ఇష్టులు కలుసుకునే తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం వేడుకలు, బహుమతి ప్రదానోత్సవం సభ- ఈ సంవత్సరం కూడా 'కరోనా కల్లోలం' వలన వాయిదా వేయడం జరిగింది. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక, సభ ఎప్పుడు నిర్వహించేది పత్రికముఖంగా తెలియజేస్తాం. గమనించగలరు.


-సం॥









# రాగతి పండరి పురస్కారం





ప్రముఖ మహిళా కార్టూనిస్ట్ కుమారి రాగతి పండరి జ్ఞాపకార్థం

**'రాగతి పండరి పురస్కారం'- 2021** సంవత్సరానికి గాను


**శ్రీమతి రమాదేవి గారికి** అందజేయబడుతుంది.


*(శ్రీమతి నెలుట్లరమాదేవిగారు 1980 నుండి 'రమా' పేరుతో కార్టూన్లు వేస్తున్నారు.*


*ఇప్పటిదాక సుమారు 1500పైగా కార్టూన్లు వేసారు.)*


*రూ. 3,300 నగదు పురస్కారం, ప్రశంసాపత్రం*


**బాపు రమణ అకాడమీ, ఆత్రేయపురం, హైదరాబాద్ వారు అందజేస్తారు.**


1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్
భవిష్యత్తులో
ఈ వీకెండ్ మేమంతా ఎండుని చూడ్డానికి ఊరవతలికి వెళ్తున్నాం..!!
Krishna


1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్
ఇంటి పన్ను
రామ్ శేషు..
ఆదాయ వనరుల కోసం మార్గాలు అన్వేషిస్తున్న ప్రభుత్వాలు..



నా కొడుకులంటే నువ్వే మంచోడివయ్యా!
..వాడు వృద్ధాశ్రమంలో వదిలేశాడు...
నువ్వు స్వర్గానికి తీసుకెళ్తున్నావు !!
స్వర్గం
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్



ఇదిగో రంగీ...పని పూర్తయ్యాక తెల్సింది.. వీళ్ళదీ మనదీ ఒకే కులం..అందుకే వదిలేస్తున్న...
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్
వినోద్



1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్
అవి చెట్లు కావు
అని చెప్పా..
విన్నావా !?
DUSTRY
వడ్డేపల్లి వెంకటేశ్


హెల్మెట్ లేనట్లుంది. కాసేపట్లో కలిసొచ్చేస్తాం
నువ్వు బయలుదేరు!!
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్
ప్రేమ్


1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్
జిమ్
3వ అంతస్తు
మెట్లు
Dr. Putheti



పాతికేళ్ళ నుండి... కోటి మొక్కలు నాటే...
కార్యక్రమం... ఈసారి కూడా నాటి...
విజయవంతం చేసినందుకు... కార్యకర్తలు
అందరికీ ధన్యవాదాలు... !!!
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్



పని కానప్పుడు, లంచం డబ్బు ఇచ్చినోడికి కొంతైనా తిరిగిచ్చేయాలి.. ఇకనుంచైనా జాగ్రత్తండీ!..
ప్రసిద్ధ
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్


కడుపులో పాములుంటే డాక్టర్కు సూపించు మావా...
T.R.బాబు
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్



'నాశవాన్ని కదిలించండి గానీ తాడు అలాగే వుంచండి అది రేపు నాకొడుక్కి ఉపయోగపడుతుందని' నోట్ రాశాడు సార్!!
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్



ఏవండోయ్...నాకు ఈతొచ్చు, మీరంతా వీడియోలు,ఫోటోలు తీయడం ఆపేసి పక్కకు తప్పకుంటే నేనెళ్ళి ఆ బాబుని రక్షింతాను...
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్



హాస్పిటల్స్
ఆయుర్వేద
హోమియోపతి
అల్లోపతి
యునాని
మీ వ్యాధికి ఏ వైద్య హాస్పిటల్ దారి సరైనదో చెబుతా, ఓ వెయ్యి రూపాయలు ఖర్చవుతుంది. లక్షలు పోసి అనుభవం తెచ్చుకున్నాను మరి.
ఓల్డ్ పేషంట్
sree
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్


1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్
....అను నేను ఈ కాయితంలో రాసున్నట్లు చేస్తానని పెమానం సేత్తున్నాను....
ప్రమాణ
కార
మహో
ప్రమాణస్వీకారంలో అన్నీ తప్పులు చదువుతు న్నారని....





చూశావుగా..?? మర్యాదగా క్యాష్ అంతా..
సర్ది ఇచ్చేస్తావా.. మాస్క్ తీయమంటావా..
BANK
7
8
9
కరోనా పాజిటివ్
LOAN
CASH
GOLD
చక్రవర్తి
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్


ఒరేయ్! ఈ.....కే మాటాడొచ్చకు డిస్టర్బ్ అవుతుంది! వచ్చే ఎన్నికలకి మన పార్టీ మ్యానిఫెస్టో రాస్తున్నా....
VRamana (ARUN)
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్


తేడిస్ ఫస్ట్ అని
ఎంకరేజ్ చేసి
ఇప్పుడు చావంటే
భయమేస్తుందంటావేట్రా
పుటాకోర్..
భగవాన్..
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్


ఆ చివర మూడూ అలా మొహం
తిప్పేసుకుంటే ఏమిటి అర్థం?!
నేను అలా చూస్తున్నది నచ్చలేదా?!
Sriram...
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్


ఇవాళ పెట్రోలు రేటు ఎంత తగ్గుతుంది..
ఇరవై పైసలా..ముప్పయి పైసలా అని లక్షల్లో
బెట్టింగులు కడుతున్నారు సార్...
పైడిశ్రీనివాస్
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్



అప్పుడు
మనల్ని పోషించే "ఆవు"తో
ఓ "ఫోటో"
ఇప్పుడు
మనం పోషించే "కుక్క"తో
ఓ "సెల్ఫీ"
సురేంద్ర
1,000 రూపాయలు విశిష్ట బహుమతి పొందిన కార్టూన్

# కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి స్మారక కార్టూన్ పోటీల్లో గెలుపొందిన కార్టూన్లు


**అంశం: సినీ కార్మికులు** | **న్యాయ నిర్ణేత:** ప్రముఖ సినీ రచయిత, దర్శకులు **శ్రీ జనర్ధన మహర్షి**



ప్రథమ బహుమతి
రూ.1000/-పొందిన కార్టూను






ద్వితీయ బహుమతి
రూ.800/-పొందిన కార్టూను





## స్పెషల్ ప్రైజ్ రూ.300/-పొందిన కార్టూన్లు











స్పెషల్ ప్రైజ్
రూ.300/-పొందిన
కార్టూన్లు
















స్పెషల్ ప్రైజ్
రూ.300/-పొందిన
కార్టూన్లు





పళ్లెం డాన్సు నేర్చుకోమన్నారాయె...
ఇంట్లో ఒక్క పళ్లెం మిగల్లేదు..
.... చెయ్యి పట్టండి .... !
Jayadev



ఆయన హైకోర్టు అడ్వకేటేనయ్యా!!
హైదరాబాదు నుండి వచ్చాక ఇక్కడే
ఇల్లు కట్టుకున్నాడు!! ఇక కర్నూల్
వెళ్ళలేక ప్రాక్టీస్ మానేసి...!!
HIGH COURT
హైకోర్టు కర్నూల్కి
తరలింపు!!






ఫ్యాక్టరీలు
స్మగ్లర్లు
ప్రకృతి
రియల్ ఎస్టేట్
Krishna



ఆయూట్యూబ్‌లో సీరియల్సన్నీ చూడ్డం మా అత్తగారికి
అలవాటు చేసేసాక..నా జోలికి రావడం మానేసారే!
SARMA



పెద్దాయనికి కారుందని పింఛన్ కట్ చేసేసారంట...కారు ఎక్కడుందో చూపిస్తే తీసుకుపోదామని వచ్చేడట సార్..
తహసీల్దార్



రేయ్...వీడు వార్నింగ్ ను మన బలహీనత అనుకుంటున్నాడు...ఏసెయ్ రా...
మాస్కా...? భలేవాడివే, కరోనా ఓ సారి వచ్చి, నా దెబ్బకు పారిపోయిందిగా. మళ్ళీ నన్ను తాకే ధైర్యం ఉందా దానికి...?
I AM A FOOL








ఆ టిక్కెట్లతో దర్శనం వల్లనే కావచ్చండీ... మన కోరికల ఒక్కటీ నెరవేరలేదు !!
దొంగ దర్శనం టికెట్ల విక్రయంలో ఆలయ సిబ్బంది చేతి వాటం



వద్దంటే... పాజిటివ్‌గా ఆలోచించాలి .... అంటూ వెళ్ళింది.... ఇపుడు చూడు.
వనజశ్రీ



ఇలా చెప్పుకోవడానికే వచ్చారు పేరంటానికి... గతంలో చీరలు నగలు గురించి చెప్పుకునేవారు!
నాది మ్యాచింగ్ మాస్క్
నాది N-95 మాస్క్
దీన్ని ఆన్‌లైన్లో తెప్పించాం ఎలా వుంది!!
మూడు లక్షలు పెట్టి బంగారంది కొనిచ్చారు మా వారు..!!
నాది N-100 మోడల్
మీరెక్కడ కొన్నారు మోడల్ బాగుంది


మంచోడని చెప్పి నన్నీయనికి కట్టబెట్టారు.. కానీ అతిమంచోడన్న నిజాన్ని దాచి నా గొంతు కోశార్రా దేవుడో!!



షుగర్" తగ్గించుకోవాలన్న తాపత్రయంలో
వరేది చెబితే అది, టీవీ ప్రకటనల్లో చెప్పిన
ుందులన్నీ తెప్పించి వాడి, ఇదిగో చివరికి ఇలా
తయారయ్యారు డాక్టర్!!
డా.విస్సినాధం.MBBS



మన జేబులు కూడా క్లీన్ చేసేయాలను కుంటున్నారు.
18% GST
SANITISER



పెళ్లికాకముందు అదేంటోగానీ మీరు
చాలా వింతగా, ఆశ్చర్యంగా నన్ను సినిమాలకీ
షికార్లకీ తిప్పి మంచి మంచి గిఫ్టులు కొనిచ్చేవారేం!



ఇంటినించి థియేటర్ దాకా- మళ్లీ అక్కణ్ణించి ఇంటి
దాకా తోయించుకునే దానికి- 'స్కూటర్ మీద వెళదామా'
అని అడగటం దేనికి గొప్పగా?!
పెట్రోలు రేటు 100/-
సరసి





పేరయ్యగారూ... నాలుగు అబద్ధాలు
ఎక్కువే చెప్పండి! నిజంతెల్సి
డైవోర్సడిగితే...
మనకి బోలు లాభం
అంటోందమ్మాయి!


ముప్పై రోజుల్లో మొరగటం ఎలా?



మొత్తం మీద సంవత్సరానికి ఓసారి.. ఇలా మదర్స్ డే రోజునైనా.. మన బ్యాచ్‌మేట్స్ అంతా.. కలవగలుగుతున్నాం రా.. హ్యాపీసూ..
మలి చూపు వృద్ధాశ్రమం


నాకు డయాబిటీసు ఉందని తెలిసింది... ఇకనుంచి ఈ లిస్టు ప్రకారం "లోగ్లైసెమిక్స్" వంటలు చేసిపెట్టండమ్మా..
న్యూట్రిషనిస్టు
NUTRIONIST
GI INDEX LIST


కొత్త మిషనుట ! పరీక్ష రాయఖర్లే,
వాడి బుర్రలో ఏ జవాబుందో అదే చెప్పేస్తుందిట !


కలర్స్ అక్కడ బాగున్నాయి. అటు పోదామా కాంతం!!


రెండేళ్ళుగా మీ రాశికి ఆదాయం ఎక్కువుంటోంది..
అందుకే రైడ్ చేయటానికొచ్చాం..!!
ఉగాది పంచాంగం
ఇన్‌కం టాక్స్
Krishna



ఫంక్షన్లో నీ కొత్తచీర చూసి
ఒక్కరు కూడా "కుళ్ళుకోలేదని"
అలా ముఖం మాడ్చుకుంటే ఎలాగే!!?..
MOHAN KUMAR







బాగా గుర్తు పెట్టుకోండి,.... ఇంకోసారి "నా వెంట్రుక కూడా
పీకలేవు" అన్నారో, ఇప్పుడు మిగిలిన వెంట్రుకలు కూడా
ఇలాగే పీకేస్తాను...



మొబైలా - ల్యాప్‌టాపుల్లో మొహాలు దూర్చేసి -
కంటికి నిద్ర లేకుండా - వంటికి శ్రమ లేకుండా -
'తిన్నామా పడుకొన్నామా' అన్నట్లు జీవనవిధానం
సాగిస్తే వంట్లోంచి పుట్టుకొచ్చే సునామియే బాబూ
ఈ డయాబిటిస్!
బీవీఎస్



కరోనా పుణ్యమా అని..
మా ఆయనకి డబ్బులు
బాగా మిగుల్తున్నాయక్కా---
సుజాత


కాలు విరిగిందని బెడ్ రెస్ట్ తీసుకుంటే
నిద్రలో బెడ్ పైనుండి పడితే
చేయి విరిగింది!!






మా కోచింగ్ ఎంత గొప్పగా ఉంటుందంటే,
ఒత్తిడి తట్టుకోలేక, స్టూడెంటుకు ఆత్మహత్య
చేసుకోవాలనిపించేంతగా....
నరనారాయణ రెసిడెన్షియల్
కళాశాల


'కరోనా' పేరు చెప్పి పబ్లిక్ లో
హాపీ గా తిరగ్గలుగుతున్నానోయ్!!
ప్రముఖ
హీరో.
BANNU*






# కార్టూనిస్ట్ ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

Cartoons: Chaitanya



✦ రెండు జళ్ళ సీతలు ఎక్కడా కనిపించరేం?

**'గుండు' సుదర్శన్‌లు వెంటపడి వే(సా)ధిస్తారనీ!!**



✦ టైం మెషీన్ ఎక్కగలిగితే  మీతో పాటు నన్నెక్కనిస్తారా?

**ఎక్కగలిగినవాడు ఎవడూ... ఇంకోడ్ని ఎక్కనిచ్చిన దాఖలాలు లేవు... ఇది చరిత్ర!**



✦ బ్రహ్మాస్త్రం కొరోనా మీద పనిచేయగలదంటారా?

**'మూతికి వస్త్రం' తప్ప...ఏ అస్త్రం పని చేయదు! (పాపం ఆ బ్రహ్మగారే శాస్త్రాలన్నీ పక్కన పెట్టి నాలుగు మూతులకి నాలుగు పెట్టుకొని... మాస్కులు.. నక్కి కూచున్నాడు... మనిషి కంట పడకుండా!)**



✦ నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే రావాలి కదా... రావట్లే ఎందుకూ?

**మనం నవ్వితే ఎదుటోడు ఏడుస్తాడు... మనం ఏడిస్తే పక్కోడు నవ్వుతాడు... ఈ ఏడుపుకి, ఆ నవ్వుకి రావు... కన్నీళ్ళు!**



✦ సెల్ ఫోను టవర్లు పీకేస్తే ఏమౌతుందీ?

**మీరు రోబో2.0 కి సీక్వేల్ ఏమన్నా ప్లాన్ చేస్తున్నారా పక్షిరాజా!?**



✦ మా పక్కింటావిడ  జుత్తు నెరిస్తే నాకెందుకు దిగులు?

**నెరిసింది జుత్తేగా... ఆవిడింకా మెరుస్తోనే ఉందిగా... అని అనుకోలేనందువల్ల!**



✦ నిన్న పెట్టిన చారుకీ, ఈ రోజు చారుకీ ఎందుకా తేడా?

**పెట్టింది ఇంటి శ్రీమతా?... ఎదురింటి చారుమతా?... పొరుగింటి చారుకి రుచెక్కువ... నిన్నటిదైనా!!**

✦ దేవుడు ఆన్ లైనులో వరాలివ్వగలిగితే?
**కష్టమర్లు... సారీ, డివోటీలు అమెజాన్‌లో ఆర్డర్లుపెడతారు!!**



✦ ప్రతి శాపానికి విమోచనం వుందటగదా?
**ప్రతి జైలు (శిక్ష)కి బెయిల్ ఉన్నట్టే! (ఏక్షన్ ఉండాలి తప్పు... ఎఫెక్ట్ ఉండకూడదు... బాపతు యవ్వారాలన్నమాట!)**





✦ శోభనం రాత్రి పెళ్ళికొడుక్కి చలి... మీ కామెంట్?
**పెళ్ళికూతురు కూడా ఉంటే బాగుండేది... ఇచ్చేది కౌగిలి!... మీరూ నేను ఏం చేస్తాం చెప్పండి?!**





✦ పెరిగిన గోళ్ళని కత్తిరించుకోవాలనిపించట్లే.. ప్చ్ ?
**నాకూ అంతే!... పెరగని జుత్తుని కత్తిరించుకోవాలనిపించట్లే... ప్చ్!**

✦ జీడిపప్పు పాకమా, బెల్లం కొమ్ములా ఏది బెటరు?
**అరిసెలా, మినపసున్నా... ఏది బెటర్?**




✦ సర్వం జగన్నాధం... ఇలాంటిదే ఇంకొకటి?
**సింగినాదం జీలకర్ర... సరిపెట్టుకోండి!**




✦ అందరికీ ప్రశ్నలడగడమే వొచ్చు!...కదా?
**కొందరికి వెయ్యడం కూడా వచ్చు... మరి... మీకు?!**






KRISHNA WEDS RADHA
ఎంత షేర్ ఆటో డ్రైవర్ పెళ్లి అయితే మాత్రం ఇలానా..
ఒక భోజనం ముగ్గురు షేర్ చేసుకోగలరు



బండి తీయ్ ! షికారుకెళ్తు !
ట్రాఫిక్ పోలీస్





నీ దుంపతెగ.. ఎరుపురంగు అయిపోతే మాత్రం కొనుక్కొచ్చేవరకూ ఆగలేవా...?!
భగవాన్..



ఏంటే.. ప్యాంట్లు చిరిగిపోయాయని కుట్టేస్తున్నావా...?
అవి చిరిగిపోవడం కాదే ఫ్యాషనే బామ్మో...


పొరపాటున కరోనా పేషెంట్ దగ్గర
పర్సులో నోట్లు కొట్టేసాన్సార్.. ఎలాగైనా సరే,
నన్ను మీరే రక్షించాలి !!
DOCTOR


'వర్క్ ఫ్రంహోమ్' చేస్తానని డ్రైవరు
స్టీరింగ్ తీసుకుని ఇంటికి వెళ్ళిపోయాడు సార్!!...


ఇదేనోయ్ పోస్టర్..
ఇంక కథ రెడీ చేసుకుని,
పిక్చర్ మొదలెట్టాలి....
నేడే చూడండి



మనం గర్వపడాలి బాఁ!!ఏరంగైనా కాని
మన రంగులో కలిసిపోవాలంతే!!



హాలో సార్.. ఎలా ఉన్నారు..?
నెగెటివ్ బాబూ..
రాంమోహన్



తెల్ల చీరలు కట్టి కట్టి బోరు కొట్టిందని రంగు చీర కట్టుకెళ్తే ఎవరూ భయపడటం లేదురా!!








అస్పృశ్యత ప్రస్తుతం చట్టబద్ధమే....
Pendela
COVID



లిప్ లాక్
తప్పక చూడండి!
కక్కుర్తిపడి ఈ సినిమా నిన్ననే చూశా! అంతా మోసం! గయ్యాళి పెళ్లాన్ని హీరోగారు నోరు మూయిస్తాడు.
అదీకథ
కళాధర్



ఒరేయ్ పెద్దాడా మోకాలు చిప్పలు మార్పించాక బాగుందిరా! ఆ డాక్టర్‌నడిగి పాతవి తీసుకో ఎందుకయినా పనికొస్తాయి....
VRamana (ARUN)


ఆంటీ!! ఒకప్పుడు శానిటైజరు ఆసుకు రమ్మని చెప్పింది మమ్మీ!! ఒకెండు రోజుల్లో యిచ్చేస్తుందట!!


# కరోనా
నేను ప్రేమించకపోతే నామీద తుమ్మి పారిపోతానని .. బెదిరిస్తున్నాడమ్మా..ఆ వెధవ!



ఈ బిల్లు ఎన్ని రంగుల్లో ఉన్నా, మనకి మాత్రం నలుపే కదా!!
28/01/2021


ఫేస్బుక్‌లో పోస్టు నచ్చకపోతే
అందరిలా కామెంటు పెట్టొచ్చుగా..
ప్రసిద్ధ



ఏంటో అన్నిట్లో కల్తీనే. చివరకు
కరెంటు కూడా... ఇంతకు ముందు
షాక్కొడితే చచ్చిపోయేవాళ్ళు...
ఇప్పుడంతగా ప్రమాదం వుండట్లేదు!
శ్రీధర్







నేను అయ్యగారు కొన్న మొక్కని,
నువ్వు అమ్మగారు కొన్న మొక్కవి!
నిన్నటి నుంచీ అయ్యగారి మీద
కోపంగా వున్నారు
అమ్మగారు!!
AVM



పెళ్ళికి ఒప్పేసుకో బావా! అబ్బాయి, ఓ
పెద్ద కుంభకోణంలో A1 ముద్దాయి
గా వున్నాడు!



మీరలా ఎదురు చూడటం శుద్ధ వేస్ట్ సార్
కవర్లు రెడీ చేసి కబురంపితే
అప్పుడొచ్చి కవరేజి ఇస్తారు..


ఉద్యోగం యిస్తాం గానీ
జీతాలు కాస్త ఆలస్యంగా
యిస్తాం! సమ్మతమేనా?
శరత్‌బాబు


మా ఆయన ఎంత మంచివారంటే,
ఆయన చనిపోయిన తరువాత కూడా
ప్రతిరోజూ వచ్చి వంట చేసి వెళ్తున్నారు..
దాస్



బ్యూటీ క్లినిక్
నాడు
నేడు
చాల్లేవే! ఇంకా తగ్గితే జబ్బుచేసిందనుకుంటారు!


మనం విదేశీ మోజులో ఉన్నాము.
వాళ్ళేమో మన సాంప్రదాయం పాటిస్తున్నారు..
అందుకే పిల్లలు తెలుగు, నేర్చుకోడానికి
విదేశాల్లో ఉంటున్నారు
చైతన్య



వాణ్ణి అలా తయారు చేసి ఇంటిచుట్టూ నాలుగు సార్లు
తిప్పితే.. ఇంట్లో ఆన్‌లైన్ క్లాసులు చూస్తున్నాడు..







నేను విలన్‌గా సినిమాల్లో క్యారెక్టర్లని
చంపినవాళ్ళందర్ని వెకేసి నాకు శిక్ష
వేయడం అన్యాయం
యమా సార్!
గాంధీ



అప్పుడు నువ్వతన్ని ముఖమ్మీద కొడితే
అతను తిరిగి నీ ముఖంమ్మీద
కొట్టలేదా ?
తిరిగి ఎందుకు కొడతాడు ?
నేను వాడి ముఖాన
కొట్టింది డబ్బు !



కలలు రంగుల్లో కనబడడానికి మాంఛి కళ్లద్దాలు రాసివ్వండి డాక్టర్ గారు
DR. అయోమయ్
MD. DO.


ఒరేయ్!..మూర్తీ!!.. నిన్న నేనూ మాయావిడా పిల్లల్తో మీ ఇంటికొచ్చి ఓ రెండు గంటలు గడిపెళ్లాం..మీకు తెలీదులే!.. సీరియల్స్ చూట్టంలో మీరు బిజీగా ఉన్నారు..
nagisetty








OHO TV
అబ్బ.... ఈ రోజు సీరియల్ ఎంత బాగుందో...!
అబ్బ... ఈరోజు నా పని ఎంత సులువైయిందో!
అయ్యప్ప


Nemalikonda
నీకు చెట్టంత కొడుకున్నాడుంటే ఏంటో అనుకునా... ఇలా అనుకోలేదు...!

# బుజ్జి హనుమా!



అమ్మ- అని...
చాలా బాగా
రాశావు హను!
అవు- బొమ్మ కూడా
వేశావే...!
ఈగ !
బాగానే రాస్తున్నావు...
ఏదీ ఒకసారి
చదువు!
రాయటం
నేర్పించారు...
ఇంకా చదవడం
నేర్పించలేదు!
©Uttam
10.9.2019



అమ్మో...
ఎల్లెల్లవయ్యా.... మాకే
దిక్కులేదు పొద్దున్నుంచీ...



మా పిడ బొమ్మ వేద్దామని ఓ
నాలుగ్గంటలు కదలకుండా కూర్చోబెట్టాను...
బిగుసుకుపోయింది







పనితీరు బాలేదని PSUలు అన్నీ ప్రైవేటు పరం చేసేశాం-
ప్రభుత్వ శాఖల పనితీరు కూడా బాగవ్వాలంటే, ప్రజాస్వామ్యం రద్దుచేసి
పాలన కార్పొ..రేట్లకివ్వాలని... పేద్ద... నివేదిక తెచ్చారు సర్!


కరోనా కాదు కానీ
ఒకట సినిమా పోస్టర్
కూడా దొరకటం
లేదు గురు



వెధవా..తోక కనిపిస్తే చాలు ప్రేమలో పడి పోవడమేనా!?
*రావెళ్ల*



నీ సిగ్గు మండినట్టే ఉంది! ఎవరూ ఏమీ అనుకోరుగాని నడుం పట్టుకోవే!






నాగుండె నిండా నువ్వే ఉన్నావంటున్నారు...చూడండి డాక్టర్...నిజమైతే పెళ్లిచేసుకుంటాను!!



మన ప్రేమను పెద్దలు అంగీకరించలేదని ఆత్మహత్య చేసుకున్నాం
...ఇప్పుడు అనిపిస్తుంది చచ్చి ఏం సాధించామని...
T.R.బాబు



అనాథ స్కూటర్
సంరక్షణాలయము
రోడ్లమీదా, కుప్పతొట్టెల
దగ్గరా వదిలేసిన వాటిని
తెచ్చి సంరక్షిస్తూవుంటారు
పాపం!


ఏ రకంగా చూసినా మీ మగాళ్ళ కన్న
స్వేచ్ఛ మాకెక్కువే దక్కిందండి బాబు









పక్క జిల్లా కోర్టులో ఇదే నేరానికి
నెల రోజులు శిక్ష వేసారు! మీరు
నాకు సంవత్సరం శిక్ష వేసారు!!
-అన్యాయం సార్!!!



మీకు నామీద ప్రేమే ఉంటే
దీని మీద నా వయసు రాయించే వారా?
నన్ను వెక్కిరించాలనే ఇలా చేసారు!
51
Birth day



ఇంతకన్నా చిన్న బొట్టు బిళ్లలు లేవా అంకుల్!?
SARMA



ఏది ఏమైనా, అదృష్టం అంటే లాకడౌనలో ఇరుక్కున్న మీ కొత్త అల్లుడిదే రావుగారు...
గాయత్రి..



అయితే మీకు ఈ పూట వంట చేయనవసరం లేదుగా....!!?


ఏంటో ఈ జీవితం కళ్ళు తుడవడానికి చాలామంది వస్తారు... కానీ ముక్కు తుడవడానికి ఎవరూ రారు! జలుబు మాత్రం వస్తుంది !!



అన్నీ లేటెస్ట్ ముగ్గులేతే ఒదినా! 16 చుక్కల్తో..
కరోనా ముగ్గు... వంద చుక్కల్తో...వాక్సిన్ ముగ్గు
9 చుక్కలతో మాస్కు ముగ్గూ....


అయ్యో! జోక్ చేశా... వద్దు. వద్దు...
పక్కింటామె వేసిన ముగ్గు కన్నా....
నేవు వేసిన ముగ్గే అందంగా ఉంది...!
M.A.రవూఫ్



పెతేడాదీ ఈ ఏర్పాటు చేత్తారు
ఊూ ఇంటోళ్ళు!!


నా ఉద్దేశం లో ముగ్గేసేటప్పుడు చెయ్యే కాకుండా
మిగతా ఒళ్ళుకూడా కదపాలి తల్లీ!!
SHH



ఆయనేమో తెల్లజుట్టుకు
నల్లరంగు... మా చిన్నాడేమో
నల్లజుట్టుకు తెల్లరంగు
వేసుకుంటారు... వదినా!


యోగ తరగతులు TV
ప్రాణాయామం
ముందుగా
మీ కుడి చేయి
శానిటైజ్ చేసుకోండి....






అమెరికా సంబంధం అని చేస్కున్న...
ఈ కరోనా వల్ల తిరిగి మీరు అమెరికా వెళ్ళేది
ఏమైనా వుందా? లేకపోతే మా వాళ్ళిచ్చిన 50 లక్షల
కట్నం తిరిగిచ్చేయండి...


కంప్యూటర్ పిల్ల ఎవరినైనా
ప్రియమైన వినియోగదారుడా
అనే అంటుంది. మిమ్మల్నే కాదు
అలా మెలితిరిగి పోనక్కర్లేదు



బతికుండగా ఊసరవెల్లి రంగులు
మార్చినట్టు పార్టీలు మార్చేవాడట.
అందుకే అలా ఏర్పాటు చేశారు..!!
జైదాస్


In Future
WATER TANK
SANITIZER TANK



OTT లో చూడండి
నేడే
సైలెన్స్
రుచీపచీ అనుకోకుండా నోరుమూసుకుని తిను... రేపు ఓటీటీలో సినిమాలో స్టేం ఇవే ఉండును
నేడే చూడండి
కళాధర్..



నువ్విప్పుడు చెప్పబోయే కథ నాకు నచ్చక పోతే దీన్ని తీసుకెళ్ళి ఏ హీరోతోనూ చెయ్యకూడదు - ఎందుకంటే రేపు ఇది హిట్ అయ్యాక నాకు జడ్జిమెంట్ లేదని పేపర్లో రాసి నా పరువు తీస్తారు!
హీరో ఆఫీస్
గాంధీ



నువ్విలా ఎదురుగా కూర్చుంటే
నాకు ఏకాగ్రత ఎలా
కుదుర్తుంది...?!!


మీ మీద ఎంత కోపం వచ్చినా కూడా.. దానిని
శానిటైజ్ చేశాకే వాడానని మీరు అర్థం
చేసుకుంటే.. అదే చాలు..!!
చక్రవర్తి





ఈ వయస్సులో నీకు రంగులు అవసరమా తులసే?
తమరికి విగ్గు అవసరమైనప్పుడు నాకూ ఇది అవసరమే!!


అమ్మా! అయ్యగారు మందు తాగుతున్నారుగ!
ముష్టిగ ఓ పెగ్గు నాకు పోస్తారా!



చచ్చు జోకేసినా..
ఇలా నవ్వుతున్నాడంటే..
మన కామెడీ షోకు
జడ్జిగా ఈయనే
కరెక్ట్!!
హా.. హా.. హా.. హో..
వడ్డేపల్లి వెంకటేశ్వర్


మాస్కు లేకుంటే మా టామీతో
ప్రాబ్లం రా...!
Jayadev


నేను 4 రోజుల్లో సినిమా
తీయగలను!
రెండ్రోజులాడే
సినిమానే కదా!!
RECTOR
GV
BANNU



వెధవా.. చదవమంటే చదవకుండా
ఫోను తిప్పుతావా.. ఉండు..
మీ టీచర్‌కి చెప్తా!!
ఓరే బాబూ.. ఫోన్‌లో పాఠాలు
వస్తున్నాయి..రా.. చూడు నాయనా..
మా బుజ్జి గాడా!!
నాడు
నేడు


దొంగ..
నీగొలుసు
ఎత్తుకు పోతుంటే..
పెద్దగా అరిస్తే..
ఎవరో ఒకరు
సహాయం...!?
అబ్బో!
ఆమాత్రం నాకు
తెలియదా! అప్పుడు
నేను లైబ్రరిలో
వున్నా.. శబ్దం..
రాకుండా అరిశా!
గ్రంథాలయం
నిశ్శబ్దం
AVM
AP16
535



పది కొచ్చేవు - కష్టపడి చదవాలింక!
ఆటలూ గీటలూ బంద్!
ఈసారి లాగా ప్రతి ఏడూ
పరీక్షలు రద్దు చెయ్యరు!
ఇప్పుడేడిస్తే ఏం లాభం?
ఒకేఒడు ముందు పుట్టాల్సింది!


రూపాయి మించి
ఎక్కువ అడగకు
బుజ్జి కన్నా..!!
తెలుసుగా..!
ఎక్కువ అవసరం
ఐతే.. అన్నయ్యలాగా
నాన్న జేబులోంచి
వందలకు వందలు
కొట్టేయడమే!!
AVM


హమ్మయ్య... ఇక్కడ
హాయిగా ఉంది!!



ఇప్పుడు యమలోకంలో 1+1 ఆఫర్
నడుస్తుందోయ్!! నీతోపాటు యింకెవరినైనా
తీసుకొస్తే శిక్షల్లో రాయితీలుంటాయ్!!
గవర్నమెంట్ ఆసుపత్రి



ఈ రాజ్యానికి ముప్పై ఆరు రాజధానులు చేసి..
నా పదిమంది భార్యల పిల్లలకు
ఒక్కొక్క రాజధాని ఇవ్వండి..



పూర్వం...ఏ చెత్తకుండీ చూసినా- అరకొరికిన లడ్డూ..
జాంగ్రీ- బూందీతో అలరారుతుండేవిరా- పిల్లకాక్!!
నేడెక్కడ చూసినా- మాస్కులూ...శానిటైజర్లే...వాయ్యారే!!
కాలదోషము!!


వీరంతా మీ
తాతయ్యలు
పోరాట యోధులు


మొదటాయన బ్రిటిష్ వారితో
రెండో ఆయన రజాకార్లతో
మూడో ఆయన కరోనాతో
పోరాటం చేశారు.


వెచ్చాలకి...రూ. 6వేలు...
కూరగాయలకి 2వేలు...
పాలకి...1800...కరెంట్....
.....కి 10వేల630రూపాయాలా?
అంటే... ఈ నెల్లో శానిటైజర్లు.... మాస్కులు, గ్లౌజులు, స్ప్రేలు, ఫేస్‌షీల్డు హ్యాండ్ వాష్ లోషన్లు...కే ఎక్కువైంది అన్నమాట!
శేఖర్


ఒకప్పుడు నువ్వంటే ప్రాణం..పిచ్చి...
నిన్ను విడిచి ఉండలేక పోయేవాణ్ణి...
ఆన్లైన్ క్లాసుల దెబ్బకి నువ్వంటే విరక్తొచ్చేసిందే బాబు..!!
Krishna


..వంటలు చేసే వాడిని శానిటైజర్ తయారు చేయడానికి తీసుకురావద్దంటే విన్నావా..? తయారు చేశాక ఎలా వుందని రుచి చూశాట్ట
..హరగోపాల్...

# లాఫ్టర్ ఈజ్ ద బెస్ట్ మెడిసన్

**మే 2వ తారీకు రాత్రి 8 గంటలకు ఈ లాఫ్టర్ యోగా క్లబ్ ప్రారంభింప బడుతుంది. ఇందులో పాల్గొన దలచిన వారందరూ 9848135309 కి వాట్సప్ చేయండి.**

**మే** మొదటి ఆదివారం. అంటే ఈ సంవత్సరం మే 2వ తారీఖు వచ్చింది. దీన్ని ప్రపంచ నవ్వుల దినోత్సవం అంటే వరల్డ్ లాఫ్టర్ డేగా పాటిస్తారు. మనందరికీ తెలుసు లాఫ్టర్ ఈజ్ ద బెస్ట్ మెడిసన్.

నవ్వటం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. ఈ నవ్వటం వలన ఎన్నో ఉపయోగాలని మనం ఆరోగ్యానికి కూడా వాడుకోవచ్చు. నవ్వటం వలన మనం మన యొక్క మూడ్ ఎలివేట్ అయ్యి మనకి స్ట్రెస్ లెవల్ తగ్గుతుంది. శరీరంలోని స్ట్రెస్ లెవెల్ని కలిగించే హార్మోన్ల ని నవ్వు తగ్గిస్తుంది. అంతేకాకుండా ఎండార్ఫిన్ మొదలైన శరీరానికి హాయి కలిగించే పదార్థాలు నవ్వు వల్ల ఉత్పత్తి అవుతాయి.

ఈ వరల్డ్ లాఫ్టర్ డే ని డా॥ మదన్ కటారియా అనే మెడికల్ డాక్టర్ ప్రారంభించారు. ఆయన లాఫ్టర్ యోగా అనే ఒక యునిక్ కాన్సెప్ట్ని కూడా డెవలప్ చేసారు. ఈ లాఫ్టర్ యోగాలో ఏంటంటే మనం కారణం లేకుండా నవ్వుకోవటం, అంటే కామెడీ గాని, జోక్స్ గాని లేకుండా నవ్వటం. నవ్వటం వల్ల షుగర్, బి.పి. కంట్రోల్ అవుతుందని, కొంతమందికి నొప్పులు తగ్గుతాయని, గుండెజబ్బులు, కేన్సర్ ఉన్నవాళ్ళకి ఉప శమనం కలుగుతుంది. ఏంక్సయిటీ, టెన్షన్, స్ట్రెస్ ఉన్నవాళ్లకి ఎంతో ఉపయోగకరమని అనేక పరిశోధనల్లో తేలింది.

ఈ లాఫ్టర్ యోగాలో ఏం చేస్తారంటే అందరూ కలిసి నవ్వటం ఒక ఎక్సర్సైజ్ లాగా ప్రారంభిస్తారు. కాని కొద్దిసేపు తర్వాత ఈ నవ్వనేది మీ అందరికీ తెలుసు ఒక అంటువ్యాధి లాంటిది అంటే ఒకరు నవ్వితే ఎదుటివారు కూడా నవ్వుతారు. అప్పుడు అందరూ నవ్వడం ప్రారంభిస్తారు. ఇలా కనీసం రోజూ పది నించి పదిహేను నిముషాలు గనక నవ్వితే అనేక ఉపయోగాలు ఉన్నాయని శాస్త్ర పరిశోధనలో, మరియు లాఫ్టర్ యోగాలో తేలింది. కాబట్టి ఈ లాఫ్టర్యోగా రోజూ చేయటం వల్ల అనేక ఉపయోగాలున్నాయని డా॥మదన్ కటారియా లాఫ్టర్ యోగా ఇంటర్నేషనల్ స్థాపించారు.

ఈ లాఫ్టర్ యోగాలో నవ్వటం అనేది పది నించి పదిహేను నిముషాలు నవ్వటం వల్లన మన శరీరంలో అనేకమైన మార్పులు మరియు ఈ లాఫ్టర్యోగాలో నవ్వుతో పాటు మన యోగాలో వున్న ప్రాణాయామం లాంటివి కలిపి చేస్తారు. అది చేయటం వలన మనకి లంగ్స్ మరియు శరీరంలో ఆక్సిజన్ ఎక్కువగా వుండడం వల్ల మనకి హాయి కలుగుతుంది. మరియు మనకి శరీరానికి ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి ఈ లాఫ్టర్ యోగా చేయటం వల్ల అనేక ఉపయోగాలున్నాయి అని తెలుసుకుని దీన్ని ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో ఈ లాఫ్టర్ యోగా చేస్తారు.

**డా॥రామ్కుమార్ లాఫ్టర్ యోగా క్లబ్. ఆన్లైన్ బేస్డ్ క్లబ్.**

ఈ లాఫ్టర్ క్లబ్ రేపు మే 2వ తారీఖున డా॥ మదన్ కటారియా గారితో ఆన్లైన్లో జూమ్లో ప్రారంభింపబడుతుంది. దీనివల్ల ఈ కరోనా సమయంలో మనకున్న స్ట్రెస్, టెన్షన్, నవ్వుకోవటం వల్ల శరీరానికి వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందని చెప్తున్నారు. టెన్షన్స్ తగ్గించుకోవడానికి రోజూ కాసేపు నవ్వుకోవటం వల్ల ఉపయోగం వుంది. ఈ యోగా లాఫ్టర్ క్లబ్లో చేరి నవ్వు వల్ల వచ్చే ఉపయోగాలు పొందుదాం!

**డా॥ వి.వి. రామ్కుమార్**

షుగరువ్యాధి నిపుణులు మరియు లాఫ్టర్ యోగా లీడర్.






Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist. Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P



"మీకు నచ్చే విధంగా
డ్రాయింగ్స్ గానీ... పోర్ట్రైట్స్ గానీ...
పిల్లల పుస్తకాలకు బొమ్మలు గానీ...
వేయించాలనుకుంటున్నారా?!
మంచి చిత్రకారుని కోసం
అన్వేషిస్తున్నారా?... ఇంతటితో మీ
అన్వేషణ ఆపేసి... మీ కళల కలని
ఈ చిత్రకారునితో నిజం చేసుకోండి!
హాస్యానందం ఆప్తులు,
బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ పి.ఎస్. బాబుని
సంప్రదించండి...
మీ కలని నిజం చేసుకోండి!"
Be **Bold**
or *Italic*
never Regular
DESIGN
is a journey of
DISCOVERY
for the fresh approach
to the design solutions
every time and any time for
whatever design domain
you need...
Creativity
is just
connecting
things
P.S. Babu
9182521436
Happy Birthday

Hasyanandam May 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC

THE WEEK - NIELSEN SURVEY 2014 7th Best Hospital in India ORTHOPAEDICS HOSPITALS

# SUNSHINE HOSPITALS

Dr. Gurava Reddy & Associates



We are the largest **JOINT** family and are heads (and knees, hips & spine) above the rest

SUNSHINE BONE & JOINT INSTITUTE

SUNSHINE HEART INSTITUTE

Our Expert **CARDIOLOGY** & CT Surgery Team

24hr HEART CARE



## Honours in Joint Replacement Surgery

- **Highest** number of Joint Replacements per year in South India
- **Second** Highest Number of Joint Replacements Per Year in ASIA
- **10,000** Joint Replacements at Sunshine in 4 Years
- **20,000** Joint Replacements by Dr. A.V. Gurava Reddy

## Infrastructure Highlights

- 350-bed facility.
- Multi-super specialty hospital.
- Entire floor dedicated to Critical Care
- 14 modular Operating Theaters with laminar airflow.
- Exclusive floor for trauma suite - 25 ER beds, X-ray units, multi-slice CT scan & 1.5 Tesla MRI scan, Cathlab, 2 operative rooms and 10-bed trauma ICU emergency with separate entry for ambulance round-the-clock.

## Multi-Super Specialty Services :

Orthopaedics | Joint Replacements | Cardiology | Cardiothoracic Surgery | Critical Care & Pain Management | Anaesthesiology | Electrophysiology | Emergency & Trauma | Minimal Access Surgery | Neurology | Neurosurgery | Oncology | Medical Oncology | Surgical Oncology | Nephrology | Pulmonology | Internal Medicine | General Surgery | Vascular Surgery | Spine Surgery | Obstetrics & Gynaecology | Paediatrics | Paediatric Surgery | Bariatric Surgery | Plastic & Cosmetic Surgery | Urology | Endocrinology & Diabetology | Gastroenterology | Surgical Gastroenterology | Rheumatology | Ophthalmology | ENT | Dental | Dermatology | Dialysis | Physiotherapy | Psychiatry | Dietetics & Nutrition | Bio-chemistry | Clinical Pathology | Micro-biology | Hepatology | Haematology | Radiology | CT Scan | MRI | Cath Lab | Blood Bank & Transfusion

**SUNSHINE HOSPITALS**

PG Road, Paradise, Sec-bad 03, Telangana, India
T: **44 55 00 00 / 43 44 45 46** F: 27 89 00 91
E: info@sunshinehospitals.com
F: facebook.com/sunshinehospitals
**8008 108 108**

**SUNSHINE HEART INSTITUTE**

PG Road, Paradise, Sec-bad 03, Telangana, India
T: **43 44 45 55** F: 27 84 32 85
E: info@sunshineheartinstitute.com
F: facebook.com/sunshineheartinstitute
**8008 102 102**

**SUNSHINE HOSPITALS BHUBANESWAR**

Spreading smiles in Odisha

Laxmi Sagar Square, Cuttak-Puri Road
Bhubaneswar, Odisha

**www.sunshinehospitals.com**